# EVENTS @ LBRCE:

***Being Industry-ready!***
***Certification program on "LABVIEW"***

The Dept. of Electronics and Communication Engineering, in association with National Instruments organized a 2-week Lab view certification Program on **"Hands on Training on My Doc and My Rio"** for III B.Tech students during 6th-19th Aug'18. The program was inaugurated by Sri.Lakireddy Prasad Reddy, in the presence of Dr.K.Appa Rao, Principal, Dr. Amara Babu,HoD, Dr.Krishna Rao, Dean, Academics & other faculty members. Sri. Naga Rajan, National Instruments, Bangalore acted as the resource person of the program. B.V.N.R.Siva kumar, Assoc.prof. &V.V.Ramkrishna, Assoc.Prof. coordinated the program.



***A view of the inaugural @ workshop on LABVIEW***

***Exploring real time learning @ seminar on "Water management"***

The Dept. of Civil Engineering organized a Seminar on **"Water Resources Management Concepts-Problems & Solutions"** for III & IV B.Tech students on 7th Aug'18. Dr.P.Lakshmi Narayana , Assoc.Prof , Wolatia soda University, Ethiopia delivered the seminar. J.Rangaiah & M.Satyanarayana coordinated the event.




***Professor from Ethiopian university @ seminar***

***Real time learning @ workshop on "Smart Energy meters"***

The Department of Electrical & Electronics, in association with ROBOCART organized a workshop on **"Smart Energy Meter Using Aurdino & GSM Technologies"** for its students during the period i.e.8th – 9th Aug'18. The program was inaugurated by Sri.Lakireddy Prasad Reddy, in the presence of Dr.K.Appa Rao, Principal, Dr. Uma Vani,HoD, & other faculty members. Himanshu Sarma & Dheeraj Viswa Karma, R&D Engineers, ROBOCART, Mumbai acted as the resource persons of the program. P.E.Raghu Babu & Y.Raghu Vamsi coordinated the event.




***Vice chairman inaugurating the workshop in EEE***

***Empowering young minds!***
***Seminar on Overseas Education***

LBRCE Skill Development Centre, in association with APSSDC conducted an awareness program on **"Higher education in USA- Required Skills"** for IV B.Tech students on 9th Aug'18. Dr. Kumar Annavarapu, Counselor, Indo American Chamber of Commerce acted as the resource person of the program. Among others, Sri.Lakireddy Prasad Reddy, Sri.G.Srinivasa Reddy,President, Dr.K.Appa Rao, Principal and others attended the program. Dr.KSMV Kumar coordinated the event.




***Dr. Kumar Annavarapu addressing students***

***Leveraging real time Learning @workshop on "IOT"***

The Dept. of Computer Science Engineering conducted a workshop on **"Internet of Things"** for II B.Tech students on 10th Aug'18. Among others, Sri.Lakireddy Prasad Reddy, Vice chairman, Dr.V.Narayana Reddy,HoD and faculty attended the inaugural function. Dr. S. V. Srikanth, Principal Technical Officer, C-DAC acted as the resource person. Dr.D.Veeriaha, senior faculty coordinated the program.



***Resource person addressing students@ IOT workshop***

.



***Co-chairman unfurling the Tricolor***

***Nationalistic fervor grips LBRCE @ 72nd Independence Day***

LBRCE celebrated the 72nd Independence Day in an atmosphere of traditional gaiety and festivity on August the15th. Sri.Lakireddy Jaya Prakash Reddy, Co-chairman hoisted the tricolor and urged youngsters to emulate the timeless ideals of our founding fathers in our march towards superpower status. Among others, Sri.Lakireddy Prasad Reddy, Sri.G.Srinivasa Reddy, President, Dr.K.Appa Rao, Principal, faculty, staff & students attended the program.

***Fresher's Day celebrations- The Dawn of an exciting journey!***

The II B.Tech students of all Branches formally welcomed I.B.Tech students at the Fresher's Day function on 14th Aug'18. This function was marked by a delectable display of fun & frolic, which was enthusiastically savored by students. Sri.Lakireddy Jayaprakash Reddy, Co-chairman advised students to enjoy the camaraderie and friendship that student life offers. Among others, Sri.Lakireddy Prasad Reddy , Vice -Chairman , President , Sri.G.Srinivasa Reddy, President, Dr.K.Appa Rao, Principal, Dr.K.Sreenivasa Reddy, Vice principal, faculty & staff greeted the freshers on this occasion.




***Dignitaries snapped @ the inaugural of Fresher's Day***



***APSSDC Director addressing students***

***Learning beyond the curve!***

***Making sense of Career @ SDC Expert Talk***

LBRCE Skill Development Centre conducted an Expert Talk on "**The role of New Age skills in Turning Students into Globally Competitive Workforce**" for all III B.Tech students on 25th August'18. Dr.K.Lakshmi Narayana, IAS (Rtd.) & Founder Director of APSSDC delivered the talk. Later, he delivered a talk on "The role of Teacher in the Emerging Educational Scenario" that was attended by the faculty. Among others, Dr.Lakireddy Hanimi Reddy, Patron, LBRCT, Lakireddy Prasad Reddy, Vice Chairman, President, Principal attended the program. Dr.KSMV Kumar coordinated the event.

***Share Learning @ workshop for NT staff***

The Department of IT conducted a 2-day workshop on **“Development of professional Skills"** for all Non-Teaching staff during the period i.e.17th -18th Aug’18. Senior professors from different departments imparted guidance on various professional aspects. Dr.K.Appa Rao, Principal inaugurated the program in the presence of Dr.D.Nagaraju, HoD and others.



***Principal delivering inaugural address@ workshop for NT***



***A view from the awareness program in MBA***

***Information is power!***

***Awareness program on “Right to Information”***

The Department of MBA conducted an awareness program on **"Right to information act"** for its students on 24th Aug’18. Earlier, Esprit management student’s club was inaugurated by Y. Jagan Mohan Rao, president, united federation for publicity of the right to information act, Kota Prasad Siva Rao, chief secretary,united federation for publicity of the right to information act. Mr. B.Kalyan Kumar,Asst.Prof. coordinated the event.

***Learning beyond the curve! Making sense of MEMS @ workshop***

The Department of Electronics & Instrumentation Engineering organized a 5-day workshop on **“MEMS Modeling using Ansys"** for B.Tech II & III Yr students during the period i.e. 20th -25th Aug’18. Sri. Vishumendra Thakur & Sri. G. Ganesh, Senior Technical officers in ARK Info Solutions Private Ltd acted as resource persons on the program. Dr.K.Appa Rao, Principal inaugurated the program in the presence of Dr.Poornaiah, HoD & faculty. Dr.T.Satyanarayana,Professor &Dr. B. Rambabu ,Professor coordinated the event.




***Principal delivering inaugural address@ MEMS workshop***

**Shared learning at its best @ workshop on Python**

The Department of Electrical & Electronics, in association with APSSDC organized a 2-week Certification program on "**Python for Everybody"** for EEE students during the period i.e.27th - 9th Sep’18. Sri.K.Saral Kumar & Sri B.Ayyappa, APSSDC imparted hands on training on Python program. Sri.Lakireddy Prasad Reddy, Vice chairman attended the valedictory function as the chief guest and distributed the certificates to students, in the presence of the Principal, HoD and others.



***Vice chairman speaking @ the inaugural of Python workshop***



***Participants in rapt attention @IEEE program***

***Towards shared learning! IEEE seminar on STEM projects***

LBRCE IEEE Student Branch conducted an Awareness program on "**Stem Projects - A Professional Career Passport & IEEE Member ship Benefits"** for all II B.Tech students on 30th Aug'18. Dr.Sadasivuni Lakshmi Narayana, Principal Scientist , National Institute of Oceanography acted as the resource person.

***Exploring the avenues of Digital Marketing @ workshop in IT***

The Department of IT organized a workshop on "**Digital Marketing**" for II year students during the period i.e. 30th -31st Aug'18. Smt. S.Sivalalitha, CEO, Hyper Techno Solution imparted hands on training on various tools in Digital marketing. K. Purushottama Rao & K. Michael Sadgun Rao coordinated the program.




***The resource person speaking @ the workshop in IT***



***The seminar in MCA in progress…***

***Real time learning @ seminar in MCA***

The MCA Department organized a Seminar on "New Technologies in Computers" for its students on 13th Aug'18. Alumnus, Sri.Y.Naresh , Software Engineer, TCS highlighted the latest trends in the It industry. The program was coordinated by Dr.P.Ashok Reddy, HoD.

## DEPARTMENT ACTIVITIES:

**Research Activities (*Papers Published /Grants Received/Facilities developed*):**

***Dept. of ME***

- **Mr.V.Dhana Raju** published a paper entitled, "Influence of injection timing on the performance, combustion and emission characteristics of diesel engine powered with tamarind seed biodiesel blend" in the International Journal of Ambient Energy, ISSN: 0143-0750, Jul'18.
- **Mr.V. Dhana Raju & Dr.Murahari Kolli** published a paper entitled, "Optimization of intake parameters for diesel engine fuelled with diesel-tamarind seed methyl ester biodiesel blend by Taguchi method" in the International Journal of Ambient Energy, ISSN: 0143-0750, Aug'18.

***Dept. of CSE***

- **Dr.D.Veeraiah** published a paper entitled, **"**Computational Model for Approximation of Rate Code in Action Potentials**"** in JARDCS, Issue. 09, Aug' 18.

*Dept. of IT*

- Ravi Kumar S. & **Nagaraju D.** published a paper entitled, **"**Multi-Swarm Whale Optimization Algorithm for Data Clustering Problems using Multiple Cooperative Strategies**"** in the International Journal of Intelligent Systems and Applications, Issue. 8, Aug'18.

- Shaik Mahaboob Basha & **Dr.D.Nagaraju** published a paper entitled,**"** An Enhanced Crow Search Optimization based Data Clustering Technique" in the Journal of Advanced Research in Dynamical & Control Systems, Vol. 10, Issue no.7, Aug'18.

- **K. Lavanya** published a paper entitled, "Distributed Serial Regression Multiple Imputation for High Dimensional Multivariate Data in Cloud Environment" in the Journal of Advanced Research in Dynamical & Control Systems, Issue no.7, Aug'18.

*Dept. of MBA*

- **R. Jeyalakshmi** attended 2-day FDP on **"**perception & perspectives on Pedagogy, the role of case study in management education**"** at GEC, Gudlavalleru,17 $^{th}$ & 18 $^{th}$ Aug'18.

- **P. Siva Reddy** presented a paper entitled, **"**rural entrepreneurship- a sustainable rural development strategy*"* in the National Conference on "rural empowerment and entrenuership for socio economic change 2018 (NCREESEC-18)**"** at Godavari Institute of Engineering & Technology, Rajahmundry, 30$^{th}$ & 31$^{st}$ Aug'18.

## ***Guest Lectures / Workshops / Conferences / Seminars***

*Dept. of MECH*

- **Alumnus, Mr.Virinchi Krishna,** Senior Engineer, Blue Star,Hyderabad delivered a career Guidance Talk on 4$^{th}$ Aug'18 that was coordinated by V.Dhana Raju and R. Praveen Kumar.

- Mr.V.Dhana Raju completed a course on **"**Computational Fluids Dynamics**"** at IISc Bengaluru, under AICTE Quality Improvement Programme,13$^{th}$-17$^{th}$ Aug'18.

- **Dr.P.Ravindra Kumar** participated in a workshop on **"**Development of Professional Skills**"** organized by department of Information Technology, LBRCE, 17$^{th}$-18$^{th}$ Aug'18.

- **Dr.S.Pichi Reddy,** S.Srinivasa Reddy,Mr. A.Nageswara Rao, Mr P.Sandeep Kumar, Mr R.Praveen Kumar, Mr J.V.Somi Reddy & Sk.Jany participated in Short Term Training Program (STTP) on "Welding Process & Physics of Welding" through ICT mode organized by NITTTR, Kolkata at LBRCE , 6$^{th}$-10$^{th}$ Aug'18.

*Dept. of ECE*

- **Dr. Y. Amar Babu** made a presentation on "On-chip Interconnects in ICs" in the research colloquia on 4$^{th}$ Aug'18.
- **Dr.S.V. Jagadeesh Chandra** made a presentation on "Low Power VLSI technology with High-K Materials" in the research colloquia on 4$^{th}$ Aug'18.
- **Dr. P. Lachi Reddy** made a presentation on "Investigations on the Nitride Interface Engineering at HfO2 / Ge stacks for MOSFET devices" in the research colloquia on 4$^{th}$ Aug'18.
- **Dr. E. V. Krishna Rao** made a presentation on "A Motivation towards Research in the research colloquia on 13$^{th}$ Aug'18.

- **Prof. B. Ramesh Reddy** made a presentation on "Applications on Fourier Transforms" in the research colloquia on 13th Aug'18.
- **Mr. M. Siva Sankara Rao** made a presentation on "Atmospheric variations based on Processing of MST Radars" in the research colloquia on 13th Aug'18.
- **Dr. M.V. Sudhakar** made a presentation on "Optical Wireless Communications systems for airborne applications" in the research colloquia on 18th Aug'18.
- **Mrs. K. Rani Rudrama** made a presentation on "Design & Analysis of a New Metamaterial Structure and its importance in Antenna Design" in the research colloquia on 18th Aug'18
- **Mr. B. Siva Hariprasad** made a presentation on "Design of 3D Frequency selective surfaces with multiple transmission poles and zeros with good elliptical response" in the research colloquia on 18th Aug'18.
- **Dr. G. Srinivasulu** made a presentation on "Power and Delay aware VLSI Circuit Design" in the staff colloquia on 25th Aug'18.
- **Mr. B.V.R. Siva Kumar** made a presentation on "Developments in Exoskeletons" in the research colloquia on 25th Aug'18.
- **Mr. G. Venkata Rao** made a presentation on "MOS for High frequency applications" in the research colloquia on 25th Aug'18.

***Dept. of MBA***

- **Dr. A Adisesha Reddy** presented a research paper entitled, "GST Accounting- New Wave of Accounting" in the 30th AIMS Annual convention at Infosys Campus, Bangalore on 31st Aug & 1st Sept'18.
- **Dr. A Adisesha Reddy** is nominated as secretary for AP chapter for the current year i.e.2018-19.

## STUDENT ACHIEVEMENTS /ACTIVITIES:

***Dept. of EEE***

- On International Youth Day, the Green **Energy Club Dept**. of **EEE** & Association of Electrical Engineers of LBRCE jointly organized a Quiz competition on " The Role of Youth for Green Society" on 12th Aug'18**.** K.Vishnu Vardhana Rao & K.S.Dharma Teja bagged the 1st Prize, while Ms B.Charitrasri & Ms. B.Bhanusri bagged the 2nd place. Dr KRL Prasad, Professor and Mr. A.V.Ravi Kumar, Asst Prof, coordinated the event.



Prize Distribution by Principal

- **K.Poojitha Gayathri** secured First position in Spot Painting on Swachta pakhwada on 13th Aug'18.

- **K.Poojitha Gayathri** secured First position in Elocution on Swachta pakhwada on 13th Aug'18.

***Dept. of IT***

- **Manvitha Bramarambhika, Vineela, Pavan, Jagadeesh Sai, S. Yamuna & Harika** awarded Merit Certificates in the 2-day workshop on "Digital Marketing", 30th -31st Aug'18.

## NSS ACTIVITIES:

- LBRCE NSS unit organized a week-long program on **"Swaccha Pakwada"** in the college campus from 10th-15th Aug'18.



***Prize winners posing with Principal & others***

- In order to preserve the priceless Telugu literary traditions and promote their usage among the youth, the LBRCE NSS unit celebrated **"Telugu Basha Dinostavam"** on 29th Aug'18. Students took part in Elocution, Essay writing, Short story telling contests.



***President presenting prize @ Telugu Basha Dinostavam***

## INDUSTRIAL VISIT

- The Dept. of MBA, organized an Industrial visit to **COCO-COLA Plant** at Atmakur**,** Mangalgiri. It was attended by 120 II year students. Dr. Y. Venkata Ramana, Kalyan Kumar and D. Kalyani coordinated the visit.



***A view of the industrial visit by MBA students***

## SPORT-ACHIEVEMENTS

- In commemoration of the Birth Anniversary of Sporting Legend, Dhyanchand, LBRCE celebrated National Sports Day on 29th Aug‟18. Dr.K.Appa Rao,Principal while inaugurating the programme, exhorted all to pursue active interest in sports. Friendly games in Cricket, Volley Ball & Badminton were conducted for boys while, girls participated in Throw ball, Badminton & Tennikoit. Mr.Raj Kumar, Physical Director led the team that coordinated the event



***Principal encouraging students as physical director looks on***

## *LBRCE IN NEWS*



**సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన**

మైలవరం: విద్యార్థులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ లకిరెడ్డి ప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ల్యాబ్ వ్యూ సెంటర్ ద్వారా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఆన్ మైడాక్ అండ్ మై రియో అనే అంశంపై రెండు వారాల శిక్షణను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో నిర్వహిస్తున్న సదస్సులను సద్వినియోగించుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో అధునాతన టెక్నాలజీ అవసరమని, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ డిజైనింగ్‌లో హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డాక్టర్ ఈ.వి. కృష్ణారావు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ వై.అమర్‌బాబు, వివిధ విభాగాధిపతులు, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ పిచ్చిరెడ్డి కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు.

సదస్సులో మాట్లాడుతున్న వైస్ చైర్మన్ లకిరెడ్డి ప్రసాద్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

**నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలి**

మైలవరం, ఆగస్టు 7: నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని ఇథియోపియాలోని వోలాటియా సోడా యూనివర్శిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి లక్ష్మీనారాయణ సూచించారు. స్థానిక ఎల్బీఆర్సీఇలోని బిటెక్ తృతీయ, ఫైనల్ ఇయర్ విద్యార్థులకు నీటి వనరుల నిర్వహణ, సమస్యలు, సమాధానాలు అనే అంశంపై ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఈసెమినార్‌లో ఆయన మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలు, అతివృష్టి, అనావృష్టి, నీటి కాలుష్యం వంటి వాటి వల్ల ప్రపంచంలో నీటి లభ్యతను అతలాకుతలం చేస్తున్నాయని అన్నారు. సకాలంలో వర్షాలు పడక పంటలు ఎండిపోయి రైతులు కష్టాలు అనుభవిస్తున్నారన్నారు. శాస్త్రీయ పద్ధతిలో నీటి నిర్వహణ ప్రపంచానికి అవసరమన్నారు. పంట సంజీవిని, ఇంకుడు గుంతల ఏర్పాటు, చెక్ డ్యాంల నిర్మాణం వంటివి ఏర్పాటు చేసుకుని నీటి అవసరాలను తీర్చుకోవాలన్నారు. వర్షం నీరు నిల్వ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె శ్రీనివాసరెడ్డి, విభాగాధిపతి రామకృష్ణ, స్టూడెంట్ చాప్టర్ సమన్వయకర్త బి రామకృష్ణ, కన్వీనర్లు రంగయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధికి సదస్సులు దోహదం



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ప్రసాద్‌రెడ్డి

మైలవరం, ఆగస్టు 8: తరగతులలో పాఠ్యాంశాలతోపాటు సదస్సులు విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరు స్తాయని ఎల్బీఆర్సీఇ వైస్ చైర్మన్ లకిరెడ్డి ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. కళాశాలలో ఈఈఈ, అసోసియేషన్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో స్మార్ట్ ఎనర్జీ మీటర్ యూజింగ్ ఆర్డినో మరియు జీఎస్ఎం టెక్నాలజీస్ అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే వర్క్‌షాప్‌ను బుధవారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో అదనపు నైపుణ్యాలకు ఇవి దోహదం చేస్తాయన్నారు. రీసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించిన ముంబై రోబోకార్డ్‌కు చెందిన ఆర్‌అండ్‌డి ఇంజనీర్స్ హిమాంశు శర్మ, దీప్తి విశ్వకర్మలు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి ఎలక్ట్రానిక్ ఎంబెడెడ్ సిస్టమ్స్‌ను అభివృద్ధి చేస్తుందని వివరించారు. తొలిరోజున స్మార్ట్ మీటర్‌లోని ముఖ్య భాగమైన ఆర్డినో ప్రోగ్రామింగ్ ప్రాముఖ్యతను వివరించారు. ఈఈఈ విభాగాధిపతి ఉమావాణి మాట్లాడుతూ ప్రపంచం మొత్తం రాబోయే రోజులలో విద్యుత్ అనుసంధాన వ్యవస్థ స్మార్ట్ గ్రేడ్ వ్యవస్థగా రూపాంతరం చెందుతుందన్నారు. ప్రిన్సిపాల్ కె అప్పారావు మాట్లాడుతూ రాబోయే రోజులలో రవాణా వ్యవస్థలో విద్యుత్ వాహనాల వినియోగం పెరిగే అవకాశం ఉన్నందున విద్యార్థులు అందుకవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఈకార్యక్రమానికి కోఆర్డినేటర్లుగా రఘుబాబు, రఘుమంశీ వ్యవహరించారు.

# సమాజంపై సాంకేతిక పరిజ్ఞానం ప్రభావం

మైలవరం, ఆగస్టు 10: సమాజంపై అధిక ప్రభావం చూపే సాంకేతిక పరిజ్ఞానం నేటి యువతకు ఎంతో అవసరమని ఎల్బీఆర్సీఇ వైస్ ప్రెసిడెంట్ లకిరెడ్డి ప్రసాదరెడ్డి అన్నారు. దేశంలోనే అత్యుత్తమ సంస్థ డి డాక్ ప్రిన్సిపాల్ ఎస్వీ శ్రీకాంత్‌చే ఇంటర్నెట్ ఆఫ్ థింక్స్ అనే అంశంపై స్థానిక ఎల్బీఆర్సీఇలో శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. ఈసదస్సులో ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు, అవగాహనా సదస్సులు విద్యార్థులకు అంతర్జాతీయ సంస్థలలో ఉద్యోగాలు సంపాదించుకునేందుకు ఉపయోగపడతాయన్నారు. ప్రిన్సిపాల్ కె అప్పారావు మాట్లాడుతూ ఈశిక్షణ ద్వారా విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడగల నైపుణ్యాన్ని సంపాదించగలరన్నారు. ఊహించలేని స్థాయిలో వేగంగా పెరుగుతున్న ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ప్రపంచం నేటి యువతకు అతి పెద్ద సవాలు అని ఈశిక్షణ ద్వారా విద్యార్థులు అటువంటి వాటిని ఎదుర్కొనే సామర్థ్యం పొందగలరని చెప్పారు. రీసోర్స్ పర్సన్ శ్రీకాంత్ మాట్లాడుతూ సీడాక్ అనేది ఈఅండ్ ఐటి మంత్రిత్వ శాఖ యొక్క ప్రధాన ఆర్‌అండ్‌డి సంస్థ అని వెల్లడించారు. ఈసంస్థ జాతీయ సాంకేతిక సామర్థ్యాలను వృద్ధి పరిచే క్రమంలో పని చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె శ్రీనివాసరెడ్డి, సీఎస్ఈ విభాగాధిపతి నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ప్రసాదరెడ్డి



శిక్షణ ఇస్తున్న దృశ్యం

# ఎల్బీఆర్సీఇలో ల్యాబ్ వ్యూ సర్టిఫికేషన్ ప్రోగ్రాం

మైలవరం, ఆగస్టు 10: స్థానిక ఎల్బీఆర్సీఇలో ల్యాబ్ వ్యూ సెంటర్ ద్వారా ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ తృతీయ సంవత్సర విద్యార్థినీ, విద్యార్థులకు హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఆన్ మైడాక్ అండ్ మై రియో అనే అంశంపై రెండు వారాల పాటు శిక్షణ కొనసాగుతోంది. ఇందులో భాగంగా హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఆన్ మై డాక్ అనే అంశంపై శిక్షణా కార్యక్రమం శుక్రవారం ముగిసింది. చివరిగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈశిక్షణ ద్వారా తాము ఆ సబ్జెక్టులో కొత్త విషయాలు నేర్చుకున్నామని హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 13 నుండి 18 వరకూ హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఆన్ మై రియో అనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని ప్రిన్సిపాల్ కె అప్పారావు తెలిపారు.

# నూతన ఆవిష్కరణలపై పట్టు అవసరం



అవగాహన సదస్సులో ఎంసీఏ విద్యార్థులు

**మైలవరం, న్యూస్‌టుడే:** కంప్యూటర్ రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలపై విద్యార్థులు పట్టు సాధించాలని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇంజినీర్ వై. నరేష్ సూచించారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎంసీఏ విభాగం ఆధ్వర్యంలో సోమవారం తృతీయ సంవత్సర విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సమీకరణాలు, ఆవిష్కరణలు, ప్రోగ్రామింగ్ తదితర అంశాల్లో నైపుణ్యం చూపడం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో కోడింగ్ ప్రముఖ పాత్ర పోషిస్తోందని, ఆటో టూల్స్ నేర్చుకుంటే ఇబ్బంది ఉండదని అన్నారు. ఎంసీఏ విభాగాధిపతి అశోక్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

* కళాశాల ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో రీకాన్ఫిగరబుల్ కంప్యూటింగ్ క్లబ్‌ని సోమవారం ప్రారంభించారు. క్లబ్ ద్వారా కొత్త టెక్నాలజీ గురించి నేర్చుకుంటారని ప్రిన్సిపాల్ అప్పారావు తెలిపారు. వివిధ అంశాలపై విద్యార్థులకు ప్రొఫెసర్ వెంకట పూలబాల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, విభాగాధిపతి వై.అమర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మెమ్స్ మోడలింగ్‌పై అవగాహన సదస్సు

మైలవరం, ఆగస్టు 25: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగం ఆధ్వర్యంలో తృతీయ, ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఐదు రోజుల పాటు మెమ్స్ మోడలింగ్, యూజింగ్-యాన్సిస్ అనే అంశంపై స్టూడెంట్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం శనివారం ప్రారంభించారు. ఈ సదస్సును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె.అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి యాన్సిస్ ఆర్‌కె ఇన్ఫో సొల్యూషన్స్ నుంచి విష్ణు మేంద్రా ఠాకూర్, గూడవల్ల గణేష్‌లు రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు.

వివిధ రకాల సెన్సార్‌లు ఎలా తయారు చేయాలో, అవి ఏవిధంగా పరిశ్రమల్లో ఉపయోగపడతాయో వివరించారు. కన్వీనర్ డాక్టర్ బి.పూర్ణయ్య, కో-ఆర్డినేటర్స్ డాక్టర్ టి.సత్యనారాయణ, డాక్టర్ వి.రాంబాబు, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద రెడ్డి, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైలవరం: స్థానిక కోర్టు ప్రాంగణంలో జడ్జి ఎస్. వరలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బాణోతు లక్ష్మి, మైలవరం పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి, తహసీల్దార్ పి. పుల్లయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు.


- లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కో చైర్మన్ లక్కిరెడ్డి జయప్రకాష్‌రెడ్డి, వైస్ చైర్మన్ లక్కిరెడ్డి ప్రసాదరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కే. అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శ్రీనివాసరెడ్డి, కళాశాల అధ్యక్షుడు జి. శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.
- స్థానిక ఎంపీపీ నంబర్ 1 పాఠశాలలో ఎంపీటీసీ సభ్యుడు షేక్ రహీమ్ మహాత్ముని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి జెండా వందనం చేశారు.

# స్వచ్ఛ భారత్‌కు సహకరించాలి



విజేతలతో ప్రిన్సిపాల్ అప్పారావు

మైలవరం, ఆగస్టు 16: స్వచ్ఛ భారత్‌కు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఎల్బీఆర్సీఇ ప్రిన్సిపాల్ కె అప్పారావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గత వారం రోజులుగా జరుగుతున్న స్వచ్ఛ పక్వాడా ఉత్సవాలు గురువారం ఇక్కడ ఘనంగా ముగిశాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాలలో భాగంగా కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం, అన్ని విభాగాలలో నిరుపయోగంగా ఉన్న పరికరాలను అధ్యాపకులు, విద్యార్థులతో సేకరింపజేయటం, అన్ని విభాగాలలో ఆయా తరగతి గదులలో ప్రయోగశాలలను, కళాశాల ఆవరణలో శుభ్రంగా ఉంచటానికి అవసరమైన పోస్టర్లను అంటించి వాక్యాలను రాయించటం, గోడ పత్రికలను అంటించటం వంటి కార్యక్రమాలు చేపట్టటం జరిగిందన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి పి అశోక్‌రెడ్డి, వలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా స్వచ్ఛ భారత్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు రాత, మౌఖిక పరీక్షలను నిర్వహించారు. వీరిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. వైస్ ప్రిన్సిపాల్ కె శ్రీనివాసరెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న అప్పారావు

# వృత్తిపరమైన నైపుణ్యాలపై ఎల్బీఆర్సీఇలో సదస్సు

మైలవరం, ఆగస్టు 17: స్థానిక ఎల్బీఆర్సీఇలో అధ్యాపకేతర సిబ్బందికి వృత్తిపరమైన నైపుణ్యతపై రెండు రోజుల వర్క్‌షాప్ శుక్రవారం ప్రారంభమైంది. ఈ సదస్సులో పాల్గొన్న ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ ప్రస్తుత కంప్యూటర్ యుగంలో వేగంగా ప్రపంచం ముందుకు సాగుతున్న తరుణంలో అందరూ దానికి తగిన విధంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. అధ్యాపకేతర సిబ్బంది ఈ వర్క్‌షాప్ ద్వారా నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సదస్సు కన్వీనర్ డి నాగరాజు మాట్లాడుతూ సిబ్బందికి కూడా సాంకేతిక పరమైన స్కిల్స్ అవసరమన్నారు. టెక్నికల్, ప్రొఫెషనల్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డీన్ చంద్రశేఖరం, కోఆర్డినేటర్స్ లావణ్య, అనుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం



సదస్సులో మాట్లాడుతున్న జగన్‌మోహనరావు

మైలవరం, ఆగస్టు 24: సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ)పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని సమాచార హక్కు ప్రచార ఐక్య వేదిక ఆంధ్రప్రదేశ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై జగన్ మోహనరావు, కోట ప్రసాద శివరావు పేర్కొన్నారు. స్థానిక ఎల్బీఆర్సీఇలో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-దాని ఉపయోగాలు అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులను ఎలా పరిష్కరించుకోవాలి, వివిధ ప్రభుత్వ రంగ శాఖలలో రికార్డు అయిన సమాచారాన్ని పౌరుడు ఎలా పొందగలడు, ఈ విధానంలో సమాచార హక్కు చట్టం పౌరులకు ఎలా సహాయపడుతుంది అనే విషయాలను విద్యార్థులకు వారు వివరించారు. ఈసందర్భంగా చట్టంలో పొందుపరచబడిన సెక్షన్స్, సబ్ సెక్షన్స్‌లను ఉపయోగించుకుని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో నివేదికలో ఉన్న సమాచారాన్ని ఎలా పొందవచ్చునో వివరిస్తూ ఈ చట్టం పరిధిలోకి వచ్చు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ శాఖల వివరాలను తెలియజేశారు. తపాలాశాఖ, భవిష్యనిధి శాఖ, పోలీస్ శాఖ, రవాణా, బీమా, బ్యాంకింగ్, రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ తదితర శాఖల సమాచారాలను తెలుసుకోవచ్చన్నారు. సమాచారం కోరిన 45 రోజులలో పొందే హక్కు ఉందన్నారు. ప్రిన్సిపాల్ కె అప్పారావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పౌరులకు ఎదురవుతున్న కొత్తకొత్త సమస్యల పరిష్కారం కోసం ఆర్టీఐ ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలియజేసిన రీసోర్స్ పర్సన్స్‌కు ధన్యవాదాలు తెలిపారు. సదస్సులో ఎంబీఏ విభాగాధిపతి ఆదిశేషారెడ్డి, కళాశాల వైస్ ప్రెసిడెంట్ జి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

## ★ ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ కె లక్ష్మీనారాయణ పిలుపు

మైలవరం, ఆగస్టు 25 : మారుతున్న కాలానికి, అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు, అధ్యాపకులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని రిటైర్డ్ ఐఏఎస్, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ కె లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక ఎల్బీఆర్సీఇలో బిటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు ది రోల్ ఆఫ్ న్యూ ఏజ్ స్కిల్స్ ఇన్ టర్నింగ్ స్టూడెంట్స్ ఇన్ టూ గ్లోబల్లీ కాంపిటిటివ్ వర్క్ ఫోర్స్ అనే అంశంపై శనివారం అవగాహన సదస్సు జరిగింది. ఈసదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ 21వ శతాబ్దంలో విద్యార్థుల ఉన్నత భవితకు కావాల్సిన ఐదు ముఖ్యమైన నైపుణ్యాలను వివరించారు. ఇందులో క్రిటికల్ థింకింగ్ మరియు ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, క్రియేటివ్ థింకింగ్ స్కిల్స్, కొలాబరేషన్ స్కిల్స్, కరేజ్ అనే విషయాల మీద ఉదాహరణలతో విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. అదేవిధంగా కళాశాల అధ్యాపకులకు ది రోల్ ఆఫ్ టీచర్ ఇన్ ది ఎమర్జింగ్ ఎడ్యుకేషనల్ సినారియో అనే అంశంపై విద్యాబోధనా విధానాన్ని మారుతున్న సామాజిక విద్యా అవసరాలకు అనుగుణంగా బోధన పద్ధతిని అనుకరించాలని దశ-దిశ నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీఆర్సీఇ ట్రస్ట్ సభ్యులు, ప్రముఖ హృద్రోగ నిపుణులు ఎల్ హనిమిరెడ్డి, కళాశాల వైస్ చైర్మన్ ఎల్ ప్రసాదరెడ్డి, ప్రెసిడెంట్ జి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ కె అప్పారావు, స్కిల్ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

# ఎల్బీఆర్సీఇలో పైథాన్ ప్రోగ్రామింగ్‌పై సర్టిఫికేషన్ శిక్షణ

మైలవరం, ఆగస్టు 27: స్థానిక ఎల్బీఆర్సీఇలో ఈఈఈ విభాగంలో ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో పైథాన్ ఫర్ ఎవ్విరిబడీ అనే అంశంపై రెండు వారాల సర్టిఫికేషన్ కోర్సు సోమవారం ప్రారంభమైంది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల వైస్ చైర్మన్ ఎల్ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యతోపాటు పరస్పరాధారిత కోర్సుల నైపుణ్యాలను పెంపొందించుకొనేందుకు వీలుగా కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను స్థాపించటం జరిగిందన్నారు. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ కె అప్పారావు మాట్లాడుతూ ప్రతి యేటా ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని పట్టాలు అందుకుంటున్న వారిలో కేవలం 20 శాతం మంది మాత్రమే ఉపాధి నైపుణ్యాలను కలిగి ఉంటున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని గ్రేడ్‌తోపాటు అదనపు కోర్సులు నేర్చుకుని ఉద్యోగ నైపుణ్యాలను వృద్ధి పరచుకోవాలన్నారు. ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు చెందిన సరల్ కుమార్, అయ్యప్పలు రీసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు. ఈఈఈ విభాగాధిపతి ఉమావాణి, కోఆర్డినేటర్ సుధీర్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కె శ్రీనివాసరెడ్డి, ఇన్‌ఫ్రాడైరెక్టర్ కె తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రసాద్‌రెడ్డి

# అమెరికాలో ఉన్నత విద్యావకాశాలు

**కష్టపడితేనే మంచి ఫలితాలు**

**మైలవరం, న్యూస్‌టుడే:** విద్యార్థులు కష్టపడి చదివితే అమెరికాలో ఉన్నత విద్యావకాశాలు తేలికగా లభిస్తాయని ఇండో అమెరికన్ స్టూడెంట్ కౌన్సిల్ (ఐఏఎస్‌సీ) డైరెక్టర్ అన్నవరపు కుమార్ అన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఐఏఎస్‌సీ ఆధ్వర్యంలో అమెరికాలో ఉన్నత విద్య అవకాశాలపై చివరి ఏడాది విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో దాదాపు 4800 పైచిలుకు విశ్వవిద్యాలయాలు ఉన్నాయని తెలిపారు. ఇక్కడి నుంచి ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థులు కేవలం 70, 80 కళాశాలలకే వెళుతుండటంతో ఫెలోషిప్‌లు అందరికీ దక్కటం లేదన్నారు. తాము అమెరికాలోని విశ్వవిద్యాలయాల్లో సుదీర్ఘంగా పర్యటించి, పూర్తి వివరాలు సేకరించామన్నారు. అక్కడ ప్రవేశాలకు నిర్వహించే జీఆర్ఈ పరీక్షలో కనీసం 300 మార్కులు సాధిస్తే మంచి అవకాశాలు వస్తాయని చెప్పారు. కళాశాల ఉపఛైర్మన్ లకిరెడ్డి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ అమెరికా విద్య భారంగా భావించే తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టకుండా చదువుకునే మార్గాలను చూసుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించటం శుభపరిణామమన్నారు. పూర్తి అర్హతలు సాధించి అమెరికాకు వెళితే మంచిదన్నారు. ఏపీ ఎన్ఆర్‌టీ అధ్యక్షుడు బుచ్చి రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అమెరికా విద్యకు వివిధ కార్పొరేషన్ల ద్వారా ఒక్కో విద్యార్థికి రూ.10 లక్షలు కేటాయించి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అమెరికాలో విద్యార్థులకు అవకాశాలు, ఎదురయ్యే ఇబ్బందుల గురించి మణి తెలిపారు. ప్రిన్సిపల్ కె. అప్పారావు; కుమార్, కాపూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న అన్నవరపు కుమార్, వేదికపై ఉప చైర్మన్ ప్రసాదరెడ్డి తదితరులు

# ముమ్ముందు ఇంజనీరింగ్‌లో కీలక మార్పులు



సదస్సులో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

మైలవరం, ఆగస్టు 30: స్థానిక ఎల్బీఆర్సీఇలో స్టెమ్ ప్రాజెక్ట్స్, ప్రొఫెషనల్ కెరీర్ పాస్ పోర్ట్, మరియు ఈఈఈఈ మెంబర్ షిప్ బెనిఫిట్స్ అనే అంశంపై గురువారం గెస్ట్ లెక్చర్ జరిగింది. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషియోనోగ్రఫీ సంస్థ ప్రిన్సిపాల్ సదాశివుని లక్ష్మీనారాయణ రీసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో భాగమైన ప్రాజెక్ట్ వర్క్ భవిష్యత్తులో తాము చేపట్టబోయే ఉపాధి, ఉన్నత విద్యా అవకాశాలను ప్రభావితం చేస్తాయని అందువల్ల ప్రాజెక్ట్ విషయం నిర్ణయాలు కీలకమని తెలిపారు. సైన్స్ టెక్నాలజీ ఇంజనీరింగ్ గణిత సంబంధించిన అంశాలపై మన దైనందిన జీవితంలో ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారాలు సూచించే అంశాలను ప్రాజెక్ట్ విషయాలుగా చేపట్టాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులనుద్దేశించి ప్రసంగిస్తూ రాబోయే రోజులలో ఇంజనీరింగ్ విద్యలో చాలా మార్పులు చోటుచేసుకోబోతున్నాయన్నారు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టబోయే వారికి కనీస విద్యార్హత పీహెచ్‌డిగా నిర్దేశించబడుతుందని పేర్కొన్నారు. కళాశాల వైస్ చైర్మన్ ఎల్ ప్రసాద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కె అప్పారావు, విభాగాధిపతి ఉమావాణి, కోఆర్డినేటర్‌లు దీపక్‌రెడ్డి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ మార్కెటింగ్‌పై ముగిసిన సదస్సు




సదస్సులో మాట్లాడుతున్న శివలలిత

మైలవరం, ఆగస్టు 31: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఐటి తృతీయ ఏడాది విద్యార్థులకు గత రెండు రోజులుగా జరుగుతున్న డిజిటల్ మార్కెటింగ్‌పై అవగాహన సదస్సు శుక్రవారం ముగిసింది. ఈకార్యక్రమంలో హైపర్ టెక్నో సొల్యూషన్స్ సంస్థ సీఈఓ శివలలిత రీసోర్స్‌పర్సన్‌గా హాజరై ప్రస్తుత ప్రపంచంలో ఆన్‌లైన్ యూజర్స్, మార్కెటింగ్ పెరుగుతున్న తరుణంలో కంప్యూటర్ ఇంజనీర్లకు భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అందుకు తగిన విధంగా విద్యార్థులు రెడీ అవ్వాలన్నారు. ప్రిన్సిపాల్ కె అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు టెక్నాలజీని నేర్చుకుంటూ అందరికన్నా ముందుండాలన్నారు. ఈకార్యక్రమంలో విభాగాధిపతి నాగరాజు, కోఆర్డినేటర్స్ పురుషోత్తమరావు, మైఖేల్ సద్గుణరావు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రపర్యటన విజ్ఞానానికి దోహదం

మైలవరం : స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎంబీఏ విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా ఆత్మకూరులోని కోకోకోలా యూనిట్‌ను సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సంస్థ పని తీరును, ఉత్పత్తి విధానం, ఉత్పత్తిలో ఉన్న వివిధ దశలు, వివిధ రకాల ఉత్పత్తులు, వాటికి కావలసిన కెమికల్ మిక్చర్స్ గురించి వివరాలు తెలుసుకున్నారన్నారు. ఉత్పత్తి మార్కెటింగ్ విధానం డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ, లాభ నష్టములు గురించి తెలుసుకుని మెలకువలు తదితర విషయాల గురించి అవగాహన పెంచుకున్నట్లు చెప్పారు.

# ఎల్బీఆర్సీఈలో ఐసీటీ ద్వారా వర్క్‌షాప్

**మైలవరం, ఆగస్టు 11 (ప్రభ న్యూస్)** : స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం నందు ఐదు రోజుల పాటు జరిగిన వర్క్‌షాప్ శనివారం ముగిసింది. వెల్డింగ్ ప్రాసెస్ అండ్ ఫిజిక్స్ ఆఫ్ వెల్డింగ్ అనే అంశంపై విద్యార్థు లకు ఐసీటీ ద్వారా శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి కెఆర్ మండల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మెకానికల్ డిపార్ట్‌మెంట్ విభాగం, ఎన్ఐటిటిటిఆర్ కోల్‌కత్తా నుండి డా. అర్పన్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా విద్యార్థులకు వెల్డింగ్‌పై ఎన్నో విషయాలను ఉపయోగపడేలా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. కె అప్పారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గురువారం, 30 ఆగస్టు 2018, కృష్ణా



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్

# ఎల్బీఆర్సీఈలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

మైలవరం, ఆగస్టు 29: స్థానిక ఎల్బీ ఆర్సీఇలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె అప్పారావు ఆటల పోటీలను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఆగస్టు 29న మేజర్ ధ్యాన్ చంద్(హాకీ) పుట్టిన రోజు అని ఆయన పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. మేజర్ ధ్యాన్‌చంద్ హాకీ క్రీడ ద్వారా దేశానికి అందించిన ఘన విజయాలను వివరించారు. ఆయనను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని కోరారు. ఈసందర్భంగా స్టూడెంట్స్ వాలీబాల్ పోటీలను ప్రారంభించారు.



విజేతలకు బహుమతులందిస్తున్న దృశ్యం

# మాతృభాష పరిరక్షణకు కృషి చేయాలి

మైలవరం, ఆగస్టు 29: మాతృభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎల్బీఆర్సీఇ ప్రెసిడెంట్ జి శ్రీనివాసరెడ్డి అన్నారు. మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం మాతృభాష విశిష్టత, ప్రాచీనత, సంస్కృతీ సంప్రదాయాలను ఈతరం, రాబోయే తరాలకు అందించాలనే అంశంపై విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటైన సభలో శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అన్ని భాషలలో తెలుగుభాష తీయనైనదని, తల్లిని గౌరవించిన మాదిరిగానే తెలుగుభాషను కూడా గౌరవించాలని అప్పుడే తెలుగుభాషకు గొప్పదనం వస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె అప్పారావు మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అన్న నానుడిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు, రికార్డులన్నీ తెలుగులోనే ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె శ్రీనివాస రెడ్డి, డీన్లు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.